పెన్ పవర్
9 YEAR ANNIVERSARY
ఉభయ గోదావరి
కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు

# మండల కేంద్రంలోనే మురుగు నీటి గుంతలు

## శానిటేషన్ నీ జాడ ఎక్కడ?



**వై.రామవరం /అడ్డతీగల, పెన్ పవర్,ఆగస్టు 18 :** మండల కేంద్రమైన అడ్డతీగల లోనే మురుగునీటి గుంతల దర్శనమిస్తున్నా, శానిటేషన్ నీ జాడ ఎక్కడ అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అడ్డతీగల లో ప్రధాన రహదారిలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ కి వెళ్ళే రహదారి ప్రక్కన, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దగ్గర మురుగు నీటి గుంత దర్శనమిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఈ మురుగు గుంత దుర్వాసన వెద జల్లుతుండడంతో బాటసారు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటున్నారు. మండల కేంద్రమైన అడ్డతీగలలో రెండు గ్రామ సచివాలయాలు ఉన్నాయని, శానిటేషన్ పక్షోత్సవాలు జరిగిన ఈ మురుగు నీటి గుంత అధికారులకు కనపడకపోవడం విశేషం అని పలువులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కనీసం మండల కేంద్రంలో ఉన్న మురుగు నీటి గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్)

## జిల్లా కలెక్టర్ షన్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 18 :**ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం నియోజక వర్గం స్థాయిలో పిఠాపురం రథాలపేట అంబేద్కర్ కమ్యునిటి హాలు లో ఈ నెల 19, సోమవారం ఉదయం 10:గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా దిగువ స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు ఉదయం 9.30 నిమిషాలకు పిఠాపురం రథాలు పేట అంబేద్కర్ కమ్యునిటి హాలు లో జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగా జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం10:00 గంటల నుంచి 01:00 గంట వరకు యదావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9.30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదేశించారు.

అర్జీదారులు ఈ విషయాన్ని విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.



# ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిలకు పెద్దపీట: మంత్రి నిమ్మల

### ఎస్. చిక్కాలలో హిందూ స్మశానవాటిక అభివృద్ధి పనులకు భూమిపూజ



**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -18:**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల అభివృద్ధిమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తారని రాష్ట్ర జలవణుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాలలో సి.ఎస్.ఆర్ నిధులు 10 లక్షలు, ఎన్ ఆర్ ఐ మోపిదేవి నరసింహనాయుడు విరాళం రూ 10 లక్షలు, శ్రీ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ 10 లక్షలు కలిపి మొత్తంగా రూ.30 లక్షలతో చేపట్టనున్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భూమి పూజ జరిపి శంకుస్థాపన చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, అభివృద్ధి పనులకు దాతల సహకారం అవసరమని పేర్కొన్నారు. శివదేవుని చిక్కాల స్మశాన వాటిక అభివృద్ధి పనులకు సహకరించిన దాతల అభినందించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిమ్మల అనంత వెంకటరామారావు, వద్దే నారాయణరావు, వేగేశ్న తాతరాజు, పూడూరి కృష్ణమూర్తి సర్పంచ్ దీడ్ల మణి వజ్రం, నాయకులు ర్యాలీ శివరామకృష్ణ ప్రసాద్, వద్దే గణేష్, సాధనాల ఉదయ భాస్కర్ ,వద్దే నారాయణస్వామి, యువన చినబాబు, కోటిపల్లి చినబాబు, గంగా బత్తుల గణేష్, బోడపాటి కాశీ విశ్వనాధం,నీలం నారాయణ మూర్తి , కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, ఇంటి శ్రీరాముడు,, కామీ శెట్టి అయ్యప్ప నాయుడు, అంగర వీరభద్ర కుమార్, దొడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబనం సాధించాలి:మంత్రి నిమ్మల




శివదేవుని చిక్కాల లో కుట్టు మిషన్లు, ధ్రుపత్రాలు అందజేత

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -18:** మహిళలు ఆర్థిక సోవలంబన సాధించాలని రాష్ట్ర చలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం శివ దేవుని చిక్కాలలో ఆదివారం శ్రీ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు, కంప్యూటర్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు. మహిళల ఆర్థికంగా ఎదగడంతోపాటు కుటుంబానికి చేయూతగా ఉండాలనే ఉద్దేశంతోనే దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆనాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థను తీసుకువచ్చారని, నేడు మంచి ఫలితాలు అందుతున్నాయని మంత్రి రామానాయుడు తెలిపారు. రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. కార్యక్రమానికి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిమ్మల అనంత వెంకట రామారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, గ్రామ సర్పంచ్ దిడ్ల మణివజ్రం,వద్దే నారాయణరావు, వేగేశ్న తాతరాజు, పూడూరి కృష్ణమూర్తి ,నాయకులు ర్యాలీ శివరామకృష్ణ ప్రసాద్, వద్దే గణేష్, సాధనాల ఉదయ భాస్కర్ ,వద్దే నారాయణస్వామి, యువన చినబాబు, కోటిపల్లి చినబాబు, గంగా బత్తుల గణేష్, బోడపాటి కాశీ విశ్వనాధం,నీలం నారాయణ మూర్తి , కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, ఇంటి శ్రీరాముడు,, కామీ శెట్టి అయ్యప్ప నాయుడు, అంగర వీరభద్ర కుమార్, దొడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా మూడోసారి ఆశీర్వదించారు.. మీ రుణం తీర్చుకోలేనిది: మంత్రి నిమ్మల

### కాంబోట్లపాలెం, గుంపర్రుల్లో వరద సాయం అందించిన మంత్రి

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -18:**అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా మూడోసారి ఆశీర్వదించిన పాలకులు నియోజకవర్గ ప్రజలందరి రుణం తీర్చుకోలేనిది అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు..ఆదివారం యలమంచిలి మండలం కాంబోట్ల పాలెం గ్రామంలో రూ 14.60 లక్షలు రూపాయలతో సిసి అంతర్గత రహదారుల నిర్మాణమునకు శంకుస్థాపన. 205 కుటుంబాలకు,గుంపర్రు గ్రామంలో 170 కుటుంబాలకు 25 కేజీలు చొప్పున బియ్యం, నిత్యవసర సరుకులను మంత్రి రామానాయుడు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మంత్రిగా నేనెక్కడున్నా నియోజకవర్గ ప్రజలకు ఇబ్బంది కలవకుండా అంతఃకరణ శుద్ధితో బాధ్యతగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. జగన్ అయిదు ఏళ్ల పాలనలో లిక్కరు, గనులు, విలువైన భూములు అన్ని అమ్ముకున్నారని, మరలా ప్రభుత్వం ఏర్పడితే అమ్ముకోటానికి ఏమీ లేదని ల్యాండు టైటిలింగు తెచ్చి ప్రజలు ప్రైవేటు భూములు కొల్లగొడటానికి ప్లాన్ వేశారన్నారు. మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ల్యాండు టైటిలింగు యాక్టును ఒక సంతంలో ముఖ్యమంత్రి రద్దు చేసారన్నారు. ఆగస్టు 15 తేదీన అన్నా క్యాంటీన్లు ప్రారంభించామని, నిరుపేదకు కేవలం 15 రూపాయలకు మూడు పూటలు కడుపునిండా భోజనం చేయవచ్చునని మంత్రి తెలిపారు. అత్యవసర సమయంలో నేను అన్నా క్యాంటీన్లో భోజనం చేశానని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చి 50 రోజులు మాత్రమే అయ్యిందని, ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అధిక వర్షాలు వరదలు కారణంగా మన ఇంటి దగ్గరకు వరద రాకుండానే 25 కేజీలు బియ్యం, సరుకులు అందజేశామన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ సమస్య వచ్చినా పరిష్కరించి, అందరిని కలుపుకుని కలిసి పనిచేసే మన ప్రజా ప్రభుత్వం అన్నారు. మన ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రహదారులు నిర్మాణాలు చేశామని, జగన్ ఐదేళ్లలో ఒక రోడ్డు వెయ్యలేదని, కనీసం రహదారికి ఉన్న గుంటలు కూడా పూడ్చలేదని మంత్రి తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు 80 శాతం రాయితీతో వరి విత్తనాలను అందజేశామన్నారు. వరద ప్రాంతాలలో మూగజీవాలు అర్ధాఆకలితో అలమటించ కూడదని ఒక్కొక్క మూగ జీవానికి 25 కేజీలు చొప్పున దాణా అందజేశామన్నారు. ప్రజా వేదిక విధ్వంసంతో నాటి వైసీపీ పాలన ప్రారంభమైతే, నేడు మన ప్రజా ప్రభుత్వం పెన్షన్ల సొమ్ము పెంపుతో సంక్షేమ పాలన మొదలైందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వస్తే పెన్షన్ సొమ్ము పంచాయతీలు బ్యాంకుల వద్దకు తిరిగి తీసుకోవాలని వైసిపి విష ప్రచారం చేసిందని, నేడు మీ ఇంటి గడప వద్దకు వచ్చి ఇస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రం అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మాట నిలబెట్టుకునేలా ఒకటవ తేదీన పెన్షన్ దారులతోపాటు ఉద్యోగులకు జీతాలు, విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్లు అందిస్తున్నామని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అరాచక రాక్షస సైకో పాలన పోవాలని ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా జగన్ ను రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టిన ఇంకా బుద్ధి రాలేదన్నారు. యువతకు గంజాయి సంస్కృతిని నేర్పిన జగన్ కు ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత లేదన్నారు. యువతకు విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ప్రత్యేక దృష్టి పెట్టామని, రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో వరదలు, అకాల వర్షాలు వచ్చిన సమయంలో జగన్ హెలికాప్టర్లో గాలిలో తిరిగినట్టే బాధితులకు సాయం గాలిలోనే కలిసి పోయిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి పంచాయతీ రాజ్ ఈఈ



యస్.శ్రీనివాస రావు, ఇంచార్జి తహశీల్దారు బాజీ సత్యనారాయణ, యంపిడివో సి.హెచ్.త్రిశూలఫాణి, డిఇలు కె.దుర్గా స్వామి నాయుడు, సి.హెచ్.సత్యనారాయణ,ఏఈలు వర్దనపు శ్యాంబాబు, కె.శ్రీనివాస్, గ్రామ సర్పంచులు అనిశెట్టి మల్లిక,తుంగా అమూల్య, యంపిటిసి సభ్యులు కంభాల సత్యశ్రీ, నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బోణం చినబాబు, చిట్టూరి సీతారామాంజనేయులు, బొప్పన హరి కిషోరు, ఆరిమిల్లి రామ శ్రీనివాస రావు, జడ్డు నరసింహా రావు, జడ్డు రాజేష్, మాత రత్నం రాజు, ఈతకోట శేషగిరిరావు, పీతల శ్రీను వాసు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు

## మహిళా డాక్టర్ పై జరిగిన క్రూరమైన సంఘటనకు వ్యతిరేకంగా

# ఆదిత్య విద్యార్థుల నిరసన ర్యాలీ

- హత్య కేసులోని ముద్దాయిలను కఠినంగా శిక్షించాలి
- డాక్టర్ అడ్డాల సత్యనారాయణ




**కాకినాడ. పెన్ పవర్ ఆగస్ట్ 18 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కలకత్తాలోమహిళా డాక్టర్ పై జరిగిన క్రూరమైన సంఘటనకు వ్యతిరేకంగా ఆదిత్య డిగ్రీ విద్యార్థుల నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు.కలకత్తాలో ఒక మహిళా వైద్యురాలు డ్యూటీలో ఉండగా ఆమె పైన జరిగిన హత్యాచారం భారత జాతి యావత్తు సిగ్గుపడే సంఘటన. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యురాలిపై జరిగిన దుశ్చర్య తీవ్ర మనస్తాపం కలిగించిందని అన్నారు. ఈ పాశవిక చర్యలో పాత్ర పోషించిన మానవ మృగాలు ఎంత పలుకుబడిగలవారైనా శిక్ష పడేలా చేయాలని కోరారు. నిజా నిజాలను నిగ్గు తేల్చాలని సత్వర శిక్షలు విధించాలని అన్నారు.

అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ మహిళలను పూజించే భారతదేశంలో మహిళల పట్ల కొన్ని మానవ మృగాలు చేస్తున్న పైశాచిక చేష్టల వలన ఆడపిల్లలకు , వారి తల్లిదండ్రులకు అభద్రతా భావం కలుగుతుందని చట్టాలను ప్రయోగించి తీవ్రమైన శిక్ష విధించినప్పుడే మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని అన్నారు. స్త్రీలని గౌరవించడం మన సాంప్రదాయం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు కళాశాల నుండి శాంతినగర్ లో గల మదర్ థెరీసా విగ్రహం వద్ద మానవహారాన్ని నిర్వహించి 'మానవ మృగాలను వెంటనే శిక్షించాలి-మహిళలను రక్షించాలి", "సత్వర న్యాయం జరగాలి" అనే నినాదాలను ఇవ్వడం జరిగింది. ర్యాలీ అనంతరం స్త్రీల పట్ల గౌరవ భావాన్ని కలిగి ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, ఇన్చార్జ్ ఎన్. మూర్తి, ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మరిడమ్మ దేవస్థానం వద్ద అన్నదానం





**పెద్దాపురం, పెన్ పవర్, ఆగస్టు 18 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఆషాడ మాస జాతర మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే జాతర విజయవంతం కావడం పట్ల ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, అసిస్టెంట్ కమిషనర్ చేబ్రోలు రామ్మోహనరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, యాళ్ళ వీరబాబు, కొరుపూరి రాజు, అనివిళ్ళ శాస్త్రి, సకురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నకు 1,01,116 రూ విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ అగస్ట్ 18:** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్నస్వయంభు క్షేత్రం, ఈ క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా ఆలయానికి తరలివస్తున్నారు. ఆదివారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాద్ స్వీకరించారు అనంతరం ఆలయ సన్నిధిలో జరుగుతున్న నూతన అభివృద్ధి పనులకు విరాళం అందించిన దాతలు రావులపాలెం గ్రామానికి చెందిన గంధం రామారావు సూర్య వెంకటలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులతో1,01,116 రూ,విరాళంగా అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి చిత్రపటం అందజేశారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి: సత్యనారాయణ




### పాలకొల్లులో పీఎంపీ వైద్యుల నిరసన కార్యక్రమం

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -18:**కలకత్తా లో పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ మౌమిత దుర్ఘటన నేపథ్యంలో దోషులను కఠినంగా శిక్షించాలని ప్రాథమిక వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు జేవి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పాలకొల్లులో ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతుగా పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక వైద్యుల సంఘాల నాయకులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బాలికలు యువత, మహిళలకు భద్రత లేదన్నారు.పాలకొల్లు,యలమంచిలి,ఆచంట, పోడూరు మండలాల అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పోడూరు మండల అధ్యక్షులు శీలం వాసు, యలమంచిలి అధ్యక్షులు %+%.పుల్లారావు ఆచంట అధ్యక్షులు %ఖ%. నాగరాజు, రాష్ట్ర సలహాదారు వివిఎస్ గంగాధర్, రాష్ట్ర ట్రెజరర్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన మహిళలపై దాడులు జరగడం దురదృష్టకరం అన్నారు. మానవత్వాన్ని మంట కలిపేలా, ఆటవిక చర్యను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుని దాడులు చేసే నేరస్తులకు భయం పుట్టేలా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,%శూ%.శేషగిరి,%ఖ%. రంగబాబు, %+%. నరేష్, %వా%. సీతారాం తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు

## మద్యం షాపుల సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి



**కాజులూరు,పెన్‌పవర్,ఆగస్టు18:** ప్రభుత్వ అబ్కారీ మద్యం షాపులలో వివిధ హోదాలలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలంటూ ఆందోళన చేపట్టారు.ఆదివారం మధ్యాహ్నం భోజన విరామం సమయంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన పలు షాపుల సిబ్బంది గొల్లపాలెం ప్రభుత్వ మద్యం షాపువద్దకు చేరుకుని ప్లకార్డులతో నిరసన తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వమే మద్యం షాపుల నిర్వహణ బాధ్యతలు చేపట్టి ఒఔట్ సోర్సింగ్ విధానంలో సూపర్‌వైజర్లు, సేల్స్‌మేన్‌లుగా నియమించిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం మద్యం షాపులను ప్రైయివేటు పరం చేసేందుకు చొరవచూపేందుకు ముందుకు వస్తున్నట్లు సమాచారం రావడంతో మేము రోడ్డెక్కే పరిస్థితి నెకొందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న షాపులను నమ్ముకుని మేము ఎంతో మంది బ్రతుకు తున్నాంమని, దీనిపైనే జీవనాధారం అంటూ పలువురు వ్యక్తులు తమ గోడును మీడియాకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రభుత్వ మద్యం షాపులపై జీవనం సాగిస్తున్నవారి సంఖ్య 18000 మంది సూపర్‌వైజర్లు, సేల్స్‌మేన్లు జీవనం ఆధారపడిఉందన్నారు. షాపులు ప్రైయివేటు పరం చేస్తే మా పరిస్థితి అగమ్యగోచరమే అని వారంతా ఆందోళన చెందుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం కనుక మద్యం షాపులను ప్రైవేటీపరం చేస్తే ప్రస్తుతం పనిచేస్తున్న సూపర్‌వైజర్లను, సేల్స్‌మాన్లను అబ్కారిశాఖకుకాని, లేదా మరే ఇతర ప్రభుత్వశాఖ లకో బదిలీచేయాల్సిందిగా వారు డిమాండ్ చేశారు.

## కోల్‌కతా ఘటన.. నిందితులను కఠినంగా శిక్షించాలి..

**కర్నూలు, పెన్ పవర్ ,ఆగస్టు 18:** కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, జూడాల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు ప్రభుత్వాసుపత్రి నుంచి రాజవిహార్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం రాజ్‌విహార్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పీజీ, ఎంబీబీఎస్ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.


ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ%ొ% కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఆసుపత్రిలోని వైద్యులకు రక్షణ కల్పించాలని కోరారు. ఘటనపై సీబీఐతో విచారణ జరిపించి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని, వైద్యుల రక్షణ కోసం కేంద్ర రక్షణ చట్టం అమలు చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కోరారు. నాయకులు అచ్యుత్, పవన్ కళ్యాణ్, భరత్, భార్గవ్ పాల్గొన్నారు.

**ఐద్వా మద్దతు**

కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల ఆవరణలో ఏపీ జూడాలు చేపట్టిన ఆందోళనకు ఐద్వా మద్దతు తెలిపింది. ఆర్‌జికార్ హాస్పిటల్‌లో పీజీ డాక్టర్%ొ% రాత్రి 2 గంటల వరకు వైద్య సేవలందించి, విశ్రాంతీ తీసుకోవడానికి రూమ్ లేకపోవడంతో సెమినార్ హాల్‌లో నిద్రిస్తుండగా ఆమెపై సామూహిక అత్యాచారం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు, పిజిలు ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు.

## వికలాంగునికి నేనున్నానని భరోసా

- అంగవైకల్యం అభివృద్ధికి అడ్డు కాదు




**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 18.**బాధల్లో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసా ఇస్తున్న మనసున్న మారాజు జమాల్ ఖాన్.కూనవరం మండలంలోని పైడిగూడెం గ్రామానికి చెందిన బత్తుల కొమరయ్య అనే వ్యక్తి కూలీ నాలి పనులు చేసుకుంటూ వివాహ ది కార్యక్రమాలకు మంగళ వాయిద్యాల పనికి వెళుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.పనికి వెళ్లి వస్తుండగా కాలులో ఇనుప మేకు గుచ్చుకోవడంతో అది కాస్త సెప్టిక్ గా మారి తొడ భాగం వరకు కుడికాలు తీసివేశారు.బాధితుడు యొక్క పరిస్థితిని తెలుసుకున్న ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ వెంటనే స్పందించి కొమరయ్య కుటుంబానికి 5వేలు ఆర్థిక సాయం జె కె సీ టీ ట్రస్ట్ తరపున అందజేశారు. జమాల్ ఖాన్ కొమరయ్య కుటుంబాన్ని అధైర్య పడవద్దు నేనున్నాను నీకు జైపూర్ కృత్రిమ కాలు పెట్టిస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోడియం అప్పారావు,ఎడవల్లి భాస్కరరావు,ఉమామహేశ్వరరావు,ట్రస్ట్ సభ్యులు ఎస్కే షాజహాన్, రియాజ్,నటరాజ్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం


- పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే పంతం



**కాకినాడ.పెన్ పవర్ ఆగస్ట్ 18 :**కాకినాడ శశికాంత్ నగర్ నందు ఈ నెల 22 న మాజీ కేంద్ర మంత్రి వర్యులు పద్మవిభూషణ్ కొణిదెల చిరంజీవి జన్మదినాన్ని మునుముందుగా పురస్కరించుకొని ఆల్ ఈజ్ వెల్ ఫౌండేషన్ వారు, మెగా చిరంజీవి అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డా. చిట్ల కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన శశికాంత్ నగర్ కాలనీ నందు మొక్కలు నాటే కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను నాటి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఈజ్ వెల్ స్వచ్ఛంధ సంస్థ, చిరంజీవి అసోసియేషన్ వారు, కాలని వాసులు, కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ సి సిబ్బంది ద్వారానే బిల్లులు చేయించాలి

ట్రైబల్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,ఆగస్టు 18:**
రంపచోడవరం ఏజెన్సీ పరిధిలో గల అన్ని మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాల, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతాలు, ఇంక్రిమెంట్లు తదితర బిల్లులను ఎంఆర్సి సిబ్బంది ద్వారానే చేయించి సకాలంలో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ట్రైబల్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు వినతి పత్రం అందజేశారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యూనియన్ నాయకుల ప్రమేయం లేకుండా జీతాల బిల్లులు చేయాలని కోరారు .జీతాల బిల్లుల తయారీలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల ప్రమేయం పూర్తిగా నిలుపుదల చేయాలని ఆయన కోరారు.

## ఈనెల 21న భారత బంద్ ను విజయవంతం చేయాలి: మంగారావు

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ కార్యాలయాల మూసివేతకు పిలుపు

**పోడూరు, పెన్ పవర్, ఆగస్టు -18:**
ఈనెల ఈనెల 21వ తేదీన ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు వర్గీకరణకి వ్యతిరేకంగా భారత బంద్ ను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సీఎం మంగారావు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాల మహానాడు నాయకులు, మాల ఉద్యోగ సంఘాల నేతలు మాల విద్యార్థి, విద్యార్థినులు, బాబాసాహెబ్ అంబేద్కర్ వాదులు, బంద్ లో హాజరై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాలను బంద్ చేయించి నిరసన తెలపాలని కోరారు. మాలల ఐక్యతతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా ముందు బంద్ ను జయప్రదం చేయాలని సూచించారు. మాలల్లో అన్ని రంగాలలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థించడం మాలల వ్యతిరేకతపై వారికున్న అభిప్రాయాన్ని మరొకసారి రుజువు చేశాయన్నారు. ఇప్పటికైనా మాలలు ఐక్యమత్యంతో వర్గీకరణ వ్యతిరేకతను సాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తిని కనపర్చాలని కోరారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే సంస్థ ముఖ్య ఉద్దేశ్యం-అంకెం సురేష్



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 18:**రెండు కిడ్నీలు పాడయ్యి డయాలసిస్ చేయించుకొనుటకు, మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న అన్నదేవరపేట గ్రామస్థుడు కౌలూరి వెంకట్రాజుకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 6 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ తెలిపారు. కష్టాలు, బాధలు, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే సంస్థ ధ్యేయమని, విద్య, వైద్య ఖర్చులకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. సంస్థ ఉపాధ్యక్షులు తిగిరిపల్లి దోసయ్య మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవడమే మానవత ధ్యేయమని, ప్రస్తుత రెండు నెలల సమయం సంస్థకు సభ్యత్వాల నమోదు సమయమని మానవతావాదులందరూ స్పందించి రూ.600 చెల్లించి సంస్థ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, కొప్పాక వెంకటేశ్వరరావు, గెడ్డం సాయిబాబా, ఇంజరపు వెంకట కృష్ణ సత్యనారాయణ, టి.ఎన్.బి.గుప్తా, కవల రామాంజనేయులు, కొయ్య నాగరాజు, అడదాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ సర్పంచులకు కార్యదర్శులకు శిక్షణ తరగతులు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఆగస్టు 18 :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులకు కార్యదర్శులకు ఆగస్టు 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు మూడు రోజులపాటు వారికి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కే మంగతాయారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి డైరెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యకలాపాలపై ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించబడనని అన్నారు. ఈ శిక్షణ తరగతులలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు ,పారిశుద్ధ్య నిర్వహణ ,వీధి దీపాలు నిర్వహణ ,పంచాయతీ పరిపాలన తదితర అంశాలపై ఈ శిక్షణ తరగతులు నిర్వహించబడునని పేర్కొన్నారు.

## రైల్వే లైన్ మంజూరు చేసినందుకు ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 18.** ఒరిస్సా రాష్ట్రం మల్కాజిగిరి నుంచి 174 కిలోమీటర్లు విలీన మండలాలైన చింతూరు, కూనవరం,ఎటపాక మండలాల మీదుగా భద్రాచలం పాండురంగపురం రైల్వే లైన్ కలిపినందుకు పెద్దర్కూర్ గ్రామం ప్రజలు ప్రధాని నరేంద్రమోడీ, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు రామారావు,పాయం వెంకయ్య మాట్లాడుతూ మా గిరిజన ప్రాంతాలకు కలగా మిగిలిపోయిందనుకున్నా రైలు ప్రయాణాన్ని నిజం చేసి రైల్వే లైన్ మంజూరి చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎంతో దోహదం పడుతుందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో నోముల సత్యనారాయణ, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి, చిచ్చుడి నారాయణ, పునేం సురేష్, పాల్గొన్నారు.

## కూచిపూడి రాణిస్తున్న జోష్ణ సాయి కి సన్మానం



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 18.**ఇటీవల కూనవరం కు చెందిన జోష్ణసాయి కూచిపూడి లో రాణిస్తుండడంతో ఆమెను ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రాచీన కాలం నాటి కూచిపూడి నాట్యం అంతరించిపోతున్న తరుణంలో జోష్ణ సాయి ఆకాశంలో ఒక నక్షత్రం లాగా కలను ప్రదర్శిస్తుండడం గొప్ప విషయం.జోష్ణ సాయి ఆంధ్ర తో పాటు తెలంగాణలోనూ ప్రదర్శన ఇస్తూ ప్రథమ స్థానంలో నిలిచింది.ఆంధ్ర,తెలంగాణలో 25 ప్రదర్శనలు చేసి ప్రతి ప్రదర్శనలో ప్రథమ స్థానంలో నిలవడం ఆమెకే సాధ్యం. దీంతో ఆమెను కూనవరం కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకయ్య దంపతులు జోష్ణ సాయి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు యాలం సీతారామయ్య, పరిటాల వెంకట్, సత్యనారాయణ,నవీన్,సతీష్, లోకేష్,భాష,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుళికలు చల్లుతుండగా స్పృహ తప్పిన 9 మంది రైతుకూలీలు..





- ఆగమేఘాలమీద అనపర్తి తరలించిన వైనం...
- నిలకడగా కూలీల ఆరోగ్యం..
- సంఘటనపై ఆరా తీసిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి..

**అనపర్తి,పెన్ పవర్,ఆగస్టు 18.**
పంట చేలో గుళికలుగా పిలవబడే క్రిమిసంహారక మందును చల్లుతుండగా 9 మంది రైతు కూలీలు స్పృహ తప్పి పడిపోవడం వారిని ఆగమేఘాల మీద 108 వాహనంపై అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించిన సంఘటన బిక్కవోలు మండలం పందలపాకలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి గ్రామానికి చెందిన
శ్రీధర్ నారాయణ రెడ్డి పొలం లో గుళికలు గుళికలు చల్లుతుండగా 9 ఎకరాల చేలో చల్లడం పూర్తయిన కొద్దిసేపటికి రైతు నారాయణ రెడ్డి ఇచ్చిన మజ్జిగ తాగి సేద తీరే సమయంలో ఒక్కరు ఒక్కరు స్పృహ తప్పి పడిపోతున్న విషయాన్ని రైతు గమనించారు. వెంటనే రైతు అప్రమత్తమై 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో కొద్ది నిమిషాల వ్యవధిలో వచ్చిన వాహనాల ద్వారా అస్వస్తులుగా ఉన్న తొమ్మిది మంది రైతు కూలీలను ఆగమేఘాల మీద ఆసుపత్రికి తరలించారు. అప్పటికి విషయం తెలుసుకున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఏరియా ఆసుపత్రి సిబ్బందిని అప్రమత్తం చేసి వాహనం ద్వారా ఆసుపత్రికి చేరుకున్న ఒక్కొక్క కూలికి వెంట వెంటనే వైద్యం వందేళ్ళ చర్యలు చేపట్టారు దీనితో ప్రమాదపుటంచుల్లోకి వెళ్లిన వాళ్లకు పూర్తి స్థాయిలో వైద్యం అందడంతో వైద్యులు కూలి రైతుల కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. వేరే కార్యక్రమాల్లో ఉన్న రామకృష్ణారెడ్డి విషయం తెలియడంతో హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి చేరుకుని సూపరిండెంట్ రామగుంరెడ్డి తో కలిసి రైతు కూలీలను పరామర్శించారు రైతు నారాయణరెడ్డి తో కలిసి మాట్లాడి అసలు ఏమి జరిగింది ఎందుకు ఒక్కసారిగా అస్వస్తులు అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయి అనే అంశంపై మాట్లాడారు. గుడికలు చల్లడం ద్వారా నా లేక రైతు అందించిన మజ్జిగ ద్వారా ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయి అనే దానిపై డాక్టర్లు పరిశీలిస్తున్నారని రామకృష్ణారెడ్డి తెలిపారు. కారణాలు ఏమైనా 9 మంది కూలీల ప్రాణాలను కాపాడడానికి డాక్టర్లు కృషి చేశారని వారి ప్రాణాలకు ముప్పు లేదని ఆరోగ్యం నిలకడగా ఉందని విలేకరులకు తెలిపారు. ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ టి ఆర్ గురెడ్డి ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించడం జరుగుతున్నది. విషయం తెలుసుకున్న జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారిణి డా ఎన్ పి పద్మశ్రీ మెరుగైన వైద్య సేవలు కోసం సి హెచ్ సి వైద్యులు తో మాట్లాడి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.

# తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ జన్మదిన మహోత్సవములు





వాడవాడల పాపన్న గౌడ 374 జయంతి వేడుకలు ఘనంగా

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 18:** తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ
ఢిల్లీ సుల్తానులను దాదాపు మూడున్నర శతాబ్దాల క్రితమే తరిమి కొట్టిన ధైర్యశాలి, మొగలాయి పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన దక్షిణ భారత సింహం, పీడిత బహుజన వర్గాల పోరాట యోధుడు, గోల్కొండ కోట పై బహుజన జెండా ఎగురవేసిన మొట్ట మొదటి బహుజన నాయకుడు, గోల్కొండ చక్రవర్తి, 21 కోటలు కట్టి బహుజన రాజ్యం స్థాపించిన మొట్టమొదటి స్వతంత్ర రాజు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌడ జాతి పౌరుషాన్ని చాటి చెప్పిన సింహ స్వప్నం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ మహారాజ్ 374వ జయంతి సందర్భంగా వాడవాడలా పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఆత్రేయపురం మండలంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహాలకు పూలమాలవేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలి గ్రామంలో గౌడ రామాలయం వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహానికి ఆత్రేయపురం టి ఎన్ టి యు సి అధ్యక్షులు గుడేల నాగేంద్ర గౌడ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల గౌడల ఐకమత్యం ను ఉనికిని చాటుదాం, పాపన్న మహారాజ్ గౌడ్ స్పూర్తితో గౌడల బావితరాల భవిష్యత్తుకు బాటలు వెయ్యాలంటూ యువతకు పిలుపునివ్వడంతో పాటు రాజకీయంగా ముందడుగులు వేయాలని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి పదవిని అధిష్టించాలని అన్నారు. గౌడ యువత నాయకుడు మాట్లాడుతూ సాధారణ గీత కార్మిక కుటుంబంలో జన్మించి తెలంగాణా పౌరుషాన్ని తెలిపిన వీరుడు, 360 ఏళ్ల కింద తెలంగాణ గడ్డపై మొఘల్ నిరంకుష పాలనను ఎదిరించి తాడిత, పీడిత ప్రజలను ఏకం చేసి బహుజన రాజ్యం నిర్మించి ,దొరలు, జాగీరుదార్ల నుంచి మొగల్‌రాజులను కూడా గడగలాడించి తెలంగాణ ప్రాంత బిడ్డల పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి మనమందరం ఒక పండగ లా జరుపుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ యూత్ బుడ్డిగ సాయిరాం గౌడ,మిద్దె వీర కౌశిక్ గౌడ, పరమట గణేష్ గౌడ, బి,వెంకట గౌడ, బి, సాయి గౌడ,కె.ప్రసాద్ గౌడ, బి,గణేష్ గౌడ, సిహెచ్, గణేష్ యువత గౌడ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలకు ఆర్థికసాయం

**కరప, పెన్ పవర్, ఆగష్టు 18:**మండల పరిధిలో రెండు గ్రామాలకు చెందిన బాధితకుటుంబాలవారికి కాకినాడ వాస్తవ్యులు విశ్రాంత చీఫ్ లేబర్ కమీషనర్ వి.శ్రీనివాసరావు రూ. 15 వేలు ఆర్థికసాయమందించారు. వలసపాకల గ్రామానికి చెందిన పువ్వల నాగబాబు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు. అలాగే గొర్రిపూడి గ్రామానికి చెందిన గండి ధర్మారావు ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. కరప మాజీసర్పంచ్ పోలిశెట్టి తాతీలు ఆయా కుటుంబాల ఆర్థిక పరిస్థితిని విశ్రాంత ఉద్యోగి శ్రీనివాసరావు కు వివరించారు. ఆయన స్పందించి నాగబాబుకు రూ. 10 వేలు, ధర్మారావు భార్య గండి వరలక్ష్మి కి రూ. 5 వేలు వంతున ఆదివారం బాధితకుటుంబాలను కల్సి విశ్రాంత ఉద్యోగి శ్రీనివాసరావు, మాజీసర్పంచ్ తాతీలుతో కల్సి ఆర్థికసాయమందించారు.

## ఏలేరు కాలువలో గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం





**వై రామవరం/అడ్డతీగల, పెన్ పవర్,ఆగస్టు 18 :** అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామ సమీపంలో ఏలూరు కాలువ నందు మహిళా మృతదేహం లభ్యమయిందని వై. రామవరం ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

ఈ మహిళా మృతదేహం కు తల, చేతులు, కాళ్లు వేరు చేయబడి మొండెం భాగమే ఉందని తెలిపారు. మహిళ వయసు సుమారు 25 నుండి 30 సంవత్సరాలు మధ్య ఉండవచ్చునని, మొండెంకు పసుపు రంగు లంగా ధరించబడి ఉన్నదని అన్నారు. సుమారు గత వారం రోజులుగా మహిళ తప్పిపోయిన లేదా ఇంటికి రాకపోయినా సమాచారం తెలిసిన ఎవరైనా వెంటనే క్రింది నెంబర్లకు ఫోన్ చేయవలసిందిగా ఎస్ఐ సూచించారు. అడ్డతీగల సీఐ 9440900786,9494598666 కానీ, అడ్డతీగల ఎస్సై 9440900769,6304181609, వై రామవరం ఎస్సై 9440904861,9599499366, దుచ్చర్తి ఎస్సై 9440904857,8499878499, గంగవరం ఎస్సై 9440900767,9133552148 తెలియజేయాలన్నారు.

## వరద బాధితులకు వితరణ



**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 18.**ఇటీవల వచ్చిన వరదల కారణంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న టేకులబోరు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వరద బాధితులకు బియ్యం, నిత్యవసరవస్తువులను కూనవరం వాస్తవ్యులు కొచ్చర్లకోట సాయి సుమారు 30 కుటుంబాలకు సహాయం చేశారు.స్థానిక వాసిగా ఊరు మీద మమకారంతో తన వంతు చిరు సహాయం చేసినట్లు కొమ్మని వీర్రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యక్షురాలు కొమ్మని సునీత, వార్డు మెంబర్ పసుపులేటి వీరబాబు, వెంకటేశ్వరి,ఎలిపే రమేష్ బాధితులకు అందించారు.

## రామ కృష్ణ మిషన్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



160 మందికి వైద్య సేవలు





**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,ఆగస్టు 18:** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ కోరారు. రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం రంపచోడవరం గ్రామ శివారులో గల గిరిజన సంచార వైద్యశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్.వి.సుబ్బారావు, డాక్టర్ దాసరి ఉమ మహేష్. డాక్టర్ ఎస్. సంపత్ కుమార్ పాల్గొని సుమారు 160మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో అవసరం అయిన వారికి 61మందికి రక్తపరీక్షలు, 08 గురికి థైరాయిడ్ పరీక్షలు, , 07గురికి, ఫిజియథెరపీ లు, 06గురుకి ఎక్స్ రే లు, చేసినట్లు స్వామీజి తెలిపారు. అలాగే వైద్య శిబిరానికి హాజరైన రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమం స్వామీజీ స్వయంగా నిర్వహించారు .ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో – ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్ బీ. ఆర్. ఎస్. శ్రీకాంత్ దాసరి పెద్ద అప్పారావు సిబ్బంది పాల్గొన్నారు .

# పేకాట స్థావరం పై పోలీసులు దాడి



ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 18:** జగ్గంపేట గ్రామంలోని శెట్టిబలిజకాలనీ శివారు పంట పొలాలలో రహస్యంగా ఆడుతున్న పేకాట శిబిరంపై ఆదివారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు పేకాట రాయులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.5200 నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. జగ్గంపేట మండల పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.